
పెద్దపల్లిరూరల్: ఓ ఇంటి ఎదుట బసవన్న సందడి


గోదావరిఖనిటౌన్: భోగి మంటలు నిర్వహిస్తున్న ప్రజలు


ఎలిగేడులో ముగ్గు వేస్తున్న తల్లీకూతుళ్లు


కాల్వశ్రీరాంపూర్‌లో రేగు పళ్ల వేడుకలు


జ్యోతినగర్: నర్రాశాలపల్లెలో భోగి మంటలు

భోగి సందడి

భోగి పండుగను సోమవారం జిల్లాలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వేకువజామున నిద్ర లేచి ఇంటి ముందు రంగులరంగుల ముగ్గులు వేశారు. వాటి మధ్య గొబ్బెమ్మలను ఉంచి పూజలు చేశారు. చిన్నారులకు రేగు పండ్లతో అభిషేకం చేశారు. భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


పాలకుర్తి: ముగ్గులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ దంపతులు


సుల్తానాబాద్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కాల్వశ్రీరాంపూర్: కిష్టంపేటలో ముగ్గులు పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్


సుల్తానాబాద్‌రూరల్: అల్లీపూర్‌లో బహుమతులు అందిస్తున్న కిరణ్


మంథని: కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు


ఎలిగేడు: ముప్పిరితోట శ్రీవేంకటేశ్వరాలయంలో..


కాల్వశ్రీరాంపూర్: పెగడపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో..


పెద్దపల్లిరూరల్: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..


గోదావరిఖనిటౌన్: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..

కమనీయం.. కల్యాణం

జిల్లాలోని ఆలయాల్లో సోమవారం గోదాదేవిరంగనాయకస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు వేదమంత్రోచ్చారణలతో కన్నుల పండువగా జరిపించారు. తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


యైటింక్లయిన్‌కాలనీ: పాల్గొన్న ఆర్జీ-2 జీఎం వెంకటయ్య దంపతులు


రామగుండం: లింగాపూర్‌లో రంగినేని వంశస్తుల ఆధ్వర్యంలో..


సుల్తానాబాద్‌రూరల్: భూపతిపూర్‌లో కల్యాణం తిలకిస్తున్న భక్తులు


జ్యోతినగర్: శ్రీవేంకటేశ్వరాలయంలో..


సుల్తానాబాద్‌లో కల్యాణం నిర్వహిస్తున్న పూజారి అభిలాష్‌శర్మ


జూలపల్లి: తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొస్తున్న భక్తులు


కమాన్‌పూర్‌లో..

క్లుప్తంగా

స్వచ్ఛంద సేవకుడు


అంబేడ్కర్ విగ్రహం వద్ద సేవ చేస్తున్న లింగయ్య

కమాన్‌పూర్: ఆయా పార్టీలకు సంబంధించిన కార్యక్రమాలు స్థానిక బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద చేస్తుంటారు. కానీ ప్రాంగణంలోని సమస్యను మాత్రం ఎవరూ పట్టించుకోరు. మండల కేంద్రానికి చెందిన మాదాసు లింగయ్య కొద్ది నెలల నుంచి ఉదయం నీళ్లు పట్టడంతోపాటు విగ్రహం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నాడు. రోజువారీ కూలి పని చేసుకునే లింగయ్య అంబేడ్కర్‌పై తన అభిమానాన్ని చాటుకుంటున్నాడు.

ఆధ్యాత్మిక గ్రంథాలు అందజేత


రాగినేడులో గ్రంథాలు అందజేస్తున్న సభ్యులు

పెద్దపల్లిరూరల్: రాగినేడు, కొత్తపల్లి గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ధర్మ ప్రచారం నిర్వహించారు. యోగేశ్వరస్వామి రచించిన ఆధ్యాత్మిక గ్రంథాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈనెల 16 దాకా కార్యక్రమాలు కొనసాగుతాయని సభ్యులు నిరంజన్, రాజు, రవీందర్‌రెడ్డి తెలిపారు. నాయకులు దేవేంద్ర, నాగిరెడ్డి, సతీశ్‌చారి, శంకర్, సాయి, వెంకట్, రాహుల్, లత, ధనలక్ష్మి, శ్రీదేవి, జ్యోతి, చంద్రవ్వ, చంద్రకళ తదితరులున్నారు.

బారికేడ్ ఏర్పాటు



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామ వాకర్స్ బృందం పెద్దంపేట రైల్వే గేట్ సమీపంలో ముళ్ల పొదల్లో నిరుపయోగంగా ఉన్న బారికేడ్‌ను రోడ్డు ప్రమాదాలు జరిగే మలుపు వద్ద సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు అభినందించారు. కొలిపాక మధుకర్‌రెడ్డి, తమ్మనవేని సతీశ్, కొలిపాక మనోహర్‌రెడ్డి, దారవేణి వెంకటేశ్, మందల నర్సింహారెడ్డి, గంగారపు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, బండి అశోక్‌గౌడ్, కోల నారాయణ, టి.చందు తదితరులున్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై చంద్రకుమార్

రామగిరి: రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని ఎస్సై పెట్టం చంద్రకుమార్ సూచించారు. సోమవారం సెంటినరికాలనీలోని తెలంగాణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ సభ్యులు ముల్కూరి శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, చారి, శ్రీనివాస్‌రెడ్డి, మేకల మారుతి, బుడిగె క్రాంతి, సంతోష్, మేకల శరణ్య, తీగల శ్రీధర్, బాలాజీ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించినందుకే కేసులు

ధర్మారం: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ప్రశ్నించినందుకే హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై అక్రమ కేసులు నమోదు చేశారని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ధర్మారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పాకాల రాజయ్య మాట్లాడారు. పార్టీ మారిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసినందుకు అక్రమ కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మల రాంబాబు, పుస్కూరి రామారావు, ఆవుల శ్రీనివాస్, వేణుగోపాల్, కాంపెల్లి చంద్రశేఖర్, ఆవుల లత, ఐత వెంకటస్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నియామకం

శ్రీవారి సేవ ట్రస్టు కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఏర్పాటు చేసిన శ్రీవారి సేవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా కొలిపాక శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా మధుసూదన్ తోట్లా, ప్రధాన కార్యదర్శిగా మంచాల వరప్రసాద్, సహాయ కార్యదర్శిగా భాస్కర్‌రావు, కోశాధికారిగా మందల లక్ష్మి, సభ్యులుగా ప్రకాశ్, రాజమౌళి, రమేశ్, వెంకటేశ్, కార్తీక్, ఆర్‌కే అగర్వాల్, మల్లీశ్వరి, మంచాల జ్యోతిని ఎన్నుకున్నారు.

కార్యవర్గం ఎన్నిక


కార్యవర్గ సభ్యులతో అంబేడ్కర్ సంఘం నాయకులు

ఎలిగేడు: ధూళికట్ట గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇరుగురాల రమేశ్, ఉపాధ్యక్షుడిగా ఇరుగురాల విజయ్, సెక్రటరీగా సుంకనపల్లి కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ఇరుగురాల కుమార్, క్యాషియర్‌గా ఇరుగురాల రమేశ్, ఆర్గనైజర్‌గా ఇరుగురాల వంశీ ఎన్నికయ్యారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సభ విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: రెండు ఐఎఫ్‌టీయూ యూనియన్ల విలీన సభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కోరారు. యైటింక్లయిన్ కాలనీలోని వివిధ సెక్షన్లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి సోమవారం విలీన సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు స్వామి, రాజేశ్వరి, మదునమ్మ, రాయమల్లు, నరేశ్, రాణి, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్మారం: నందిమేడారం సహకార సంఘం క్యాలెండర్‌ను సోమవారం సంఘం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ సామంతురల రాజమల్లు, డైరెక్టర్లు బొడ్డు మల్లయ్య, భరత్ స్వామి, దీటి శ్రీనివాస్, తమ్మడవేని రాజయ్య, సాయిరి కుమార్, పాలమాకుల తిరుపతిరెడ్డి, ఈదుల శివకుమార్‌రెడ్డి, ఇస్లావత్ రూపానాయక్, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బలరాంరెడ్డి

తెల్ల రేషన్ కార్డు దరఖాస్తులకు ఆహ్వానం

- 26 నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ
- మంత్రివర్గం నిర్ణయంతో లబ్ధిదారుల్లో చిగురిస్తున్న ఆశలు

సుల్తానాబాద్: ప్రభుత్వం అన్ని పథకాలకు తెల్ల రేషన్ కార్డును లింకు పెట్టడంతో కార్డులు లేక అర్హులైన పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ముందుచూపుతో వ్యవహరిస్తోంది. తెల్ల రేషన్ కార్డు లేనివారికి ఈనెల 26 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో తీర్మానానికి ఆమోదం తెలిపినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గ్రామ, పట్టణాల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ నగదు బదిలీ, ఆరోగ్యశ్రీ కార్డుతోపాటు పలు రకాల సేవలు తెల్ల రేషన్ కార్డు కలిగిన వారిని ప్రామాణికంగా తీసుకొని ముందుకు వెళ్తుండడంతో.. తెల్ల రేషన్ కార్డు కోసం పలువురు అర్హులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కరోనా సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తుండడంతో.. ఆహార భద్రత కార్డు కోసం ఎదురుచూస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి అర్హులు కార్డు కోసం ఎదురు చూడక తప్పలేదు.

జిల్లాలో 14 మండలాలు, 269 గ్రామాలున్నాయి, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, గోదావరిఖని కార్పొరేషన్ పరిధిలో జిల్లాలో 480 దుకాణాలు, 6,27,841 యూనిట్లు, అన్నపూర్ణ కార్డులు 175, రేషన్ కార్డులు 2,10,147, అంత్యోదయ కార్డులు 12,297 ఉన్నాయి. ఈ కార్డుల్లోని ఒక్కో లబ్ధిదారుకు 6 కిలోల చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రతి నెలా సుమారు మొత్తం 3,506 మెట్రిక్ టన్నుల పంపిణీ బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.


బియ్యం దిగుమతి చేస్తున్న హమాలీ కార్మికులు

గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

ఈనెల 26 నుంచి పట్టణాలు, వార్డులు, గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమానికి మంత్రివర్గం ఆమోదం తెలపడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 269 గ్రామ పంచాయతీలు, 14 మండలాలు గోదావరిఖని కార్పొరేషన్‌తోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపల్‌లో ఉన్నాయి. దరఖాస్తులు స్వీకరించిన అనంతరం వెబ్‌సైట్లో అప్లోడ్ చేసి అర్హులకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశముంది

తల్లిగారింట్లో తొలగింపు..

వివాహం జరిగిన తర్వాత తల్లిగారింట్లో కూతురి పేరును రేషన్ కార్డులో తొలగించగా.. అత్తగారింట్లో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించకపోవడంతో రెండువిధాలా నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి తమ పిల్లల పేర్లు చేర్చాలని ప్రభుత్వాన్ని వేడుకున్నా స్పందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ అలాంటివి 17వేల పైనే జిల్లావ్యాప్తంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు సైతం రేషన్ కార్డు రాక నిరీక్షిస్తున్నారు.

మంచి నిర్ణయం



ప్రభుత్వ నిర్ణయం మంచిది. కొత్తగా పెళ్లయిన దంపతులతోపాటు పిల్లల పేర్లు చేర్చే అవకాశముంది. అర్హులకు రేషన్ కార్డులందుతాయి.

– కోటగిరి రమేశ్, నీరుకుల్ల

ఉత్తర్వులు రాగానే అమలు



ఉత్తర్వులు రాగానే అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులందిస్తాం. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వ్యవహరిస్తాం. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారిని లాగిన్‌లో డీఎస్‌వో నుంచి కమిషనర్ లాగిన్‌కు పంపుతాం.

– రాజేందర్, సివిల్ సప్లయ్ అధికారి, పెద్దపల్లి

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఎలిగేడు: లాలపల్లిలో ప్రతి ఏటా నిర్వహించే మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో దిష్టికుంభం కన్నుల పండువగా నిర్వహించారు. ఈనెల 15న స్వామివారి లగ్నపట్నం, 17న నాగవెల్లి పట్నం, అగ్ని గుండాలు, అన్నదానం వంటి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కొప్పెర రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మామిడి ఢిల్లేశ్వర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు చిగుర్ల రాములు, కోమటిరెడ్డి బుచ్చిహన్మంతరెడ్డి, తీపిరెడ్డి మల్లారెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, తీపిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వరాజేశ్వర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



క్రీడాకారులు నైపుణ్యం పెంచుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: క్రికెట్ క్రీడాకారులు నైపుణ్యం ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ అన్నారు. జాఫర్‌ఖాన్‌పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు ట్రోఫీ, రూ.5వేల నగదు సొంతంగా అందించారు. వెన్నంపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచులు వెల్తూరి రమేశ్, మాదాసి సతీష్, నాయకులు పొల్సాని సునీల్, మునీర్, శ్రావణ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

గోదావరిఖని: కోరుకంటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు సోమవారం 9వ డివిజన్ జనగామ గ్రామంలో ప్రారంభమయ్యాయి. 24 జట్లు పాల్గొంటున్నాయి. కార్పొరేటర్ జనగాం కవితసరోజిని, నాయకులు అచ్చె వేణు, బొడ్డుపల్లి రవీందర్, బొడ్డు రవీందర్, తోకల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. విజేతకు రూ.20వేల నగదు, రన్నరప్‌కు రూ.10వేలు, తృతీయ జట్టుకు రూ.5వేలు నగదు బహుమతి అందిస్తామని నిర్వాహకుడు జితేందర్ తెలిపారు.